# 6వ అధ్యాయం

ఆర్ అండ్ ఆర్ ప్రయోజనాలు:

## 6.0 ప్రాజెక్టు బాధిత కుటుంబాలకు ఆర్ అండ్ ఆర్ ప్రయోజనాలు:

6.1 పునరావాస, సహాయ (ఆర్ అండ్ ఆర్) ప్రయోజనాలను, పాలసీలో పేర్కొన్న నిర్దిష్ట మినహాయింపు నిబంధనల మేరకు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు చెందిన వారైనా లేదా దారిద్ర్య రేఖకు ఎగువన ఉన్న కుటుంబాలకు చెందిన వారైనా ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాలకు, ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాల వారందరికి విస్తరింపచేయాలి.

6.2 **ఇంటిస్థలం కేటాయింపు / ఎక్స్‌గ్రేషియా చెల్లింపు:**

ఎ) గ్రామంలో 5 సెంట్లవరకు విస్తీర్ణంగల ఇంటిస్థలం కలిగివుండి అట్టి స్థలం స్వాధీనం పరచుకున్న ఏదేని ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబానికి, గ్రామీణ ప్రాంతాల్లో అయితే 202 చ.మీ. (5 సెంట్లు), పట్టణ ప్రాంతాల్లో అయితే 75 చ.మీ. ఇంటిస్థలం పునరావాస ప్రాంతంలో కేటాయించవలెను. అట్టి ఇంటిస్థలంలో ఉన్న ఏదేని నిర్మాణాలకు నష్టపరిహారం కూడా చెల్లించబడును. [1]

ఎ) 1)పైన నిర్వచించిన ఏదేని నిర్వాసిత కుటుంబం తమకు నచ్చిన ప్రదేశానికి వలసవెళ్ళి, స్థిర పడాలని కోరుకుంటే, పునరావాస ప్రాంతంలో ఇవ్వాల్సిన ఇంటిస్థలానికి బదులుగా తగిన నగదు నష్ట పరిహారంతోబాటు వారి స్వంత ఇంటిస్థలంలోని నిర్మాణాలకు తగిన నష్ట పరిహారం కూడా చెల్లించబడుతుంది. మరియు అట్టి నిర్వాసిత కుటుంబం దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నట్టిదయితే ప్రభుత్వం కాలానుగుణంగా నిర్ణయించే, తగిన ఏకకాలిక ఆర్థిక సహాయం ఇంటి మరియు సానిటరీ లెట్రిన్‌ల నిర్మాణానికి ఇవ్వబడును. [2]

బి) ఏదేని ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబం 5 సెంట్లకంటే ఎక్కువ ఇంటిస్థలం కలిగివుంటే, అట్టి కుటుంబానికి గ్రామీణ ప్రాంతాల్లో అయితే 202 చ.మీ. పట్టణ ప్రాంతాల్లో అయితే 75 చ.మీ. ఇంటిస్థలం పునరావాస ప్రాంతంలో కేటాయిస్తూ, 5 సెంట్లకంటే అధికమైన ఇంటిస్థలానికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి. (ఉదాహరణకు ఏదేని కుటుంబం ప్రాజెక్టు ప్రభావిత ప్రాంతంలో 20 సెంట్ల ఇంటిస్థలం కలిగివుండి, అట్టి కుటుంబంలో ఇద్దరు మేజరు కుమారులు నివసిస్తూంటే వారు 3 ఇంటిస్థలాలు 5 సెంట్ల చొప్పున వారు పునరావాస ప్రాంతంలో తీసుకుంటే, మిగిలిన 5 సెంట్ల (20 సెంట్లు – 3x5 సెంట్లు = 15 సెంట్లు) స్థలానికి ఎక్స్‌గ్రేషియా పొందుతారు. [1]

సి) పైన పేర్కొన్న నష్టపరిహారం/ఎక్స్‌గ్రేషియా మొత్తము ప్రైవేటు / పట్టా భూములు సేకరించే ప్యాకేజికి అనుగుణంగా ఉండాలి. [2]

6.3 **ఇంటి నిర్మాణానికి గ్రాంట్లు:**

ఒకేసారి ఇచ్చే రూ.40,000/–లు ఆర్థిక సహాయం రూ.50,000/–లకు పెంచబడింది. ఈ పెంపుదల ఈ ఉత్తర్వు తేది తరువాతి కాలానికి మాత్రమే వర్తిస్తుంది.

08-04-2005 తేదీనుండి 10-12-2007వ తేదీ వరకు అప్పటికే తమ ఇళ్ళకు మారిన వారికి, రూ.5,000/–లు మంజూరు చేయబడును.

పై వాటితోపాటు, రు.3,000/–ల మొత్తము ఇంటి నిర్మాణ గ్రాంటుకు అదనంగా శానిటరీ టాయిలెట్ నిర్మాణంకోసం ఇవ్వబడును. ఈ పెంపుదల జి.వొ.ఎమ్.ఎస్.నెం.68, విడుదల చేయబడ్డ తేది.08-04-2005 నుండి కూడా వర్తిస్తుంది. [3]

1. జి.ఓ.ఎమ్.ఎస్.నెం.76, నీటిపారుదల ఆయకట్టు ప్రాంత అభివృద్ధి (ప్రాజెక్టు విభాగం, ఎల్.ఎ. IV ఆర్ అండ్ ఆర్) శాఖ, తేది.13-04-2006 ద్వారా సవరణ.
2. జి.ఓ.ఎమ్.ఎస్.నెం.134, నీటిపారుదల ఆయకట్టు ప్రాంత అభివృద్ధి (ప్రాజెక్టు విభాగం, ఎల్.ఎ. IV ఆర్ అండ్ ఆర్) శాఖ, తేది.13-11-2009 ద్వారా సవరణ.
3. జి.ఓ.ఎమ్.ఎస్.నెం.271, నీటిపారుదల ఆయకట్టు ప్రాంత అభివృద్ధి (ప్రాజెక్టు విభాగం, ఎల్.ఎ. IV ఆర్ అండ్ ఆర్) శాఖ, తేది.11-12-2007 ద్వారా సవరణ.

6.4 **సేకరణ తరువాత సన్నకారు లేదా పేద రైతులుగా లేదా భూమిలేని నిరుపేదలుగా మారినట్టి ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాలకు సేకరించిన భూమికి బదులుగా ప్రభుత్వ భూమి కేటాయింపు:** బంజరు / డీ గ్రేడెడ్ లేదా ప్రభుత్వ వ్యవసాయ భూమి కేటాయింపు విషయంలో, సేకరించిన భూమికి బదులుగా జిల్లాలో లభ్యంగా ఉన్నట్లయితే, అట్టి భూమి కేటాయింపుకు ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాలు అంగీకరించినట్లయితే, అట్టి ప్రతి ప్రాజెక్టు ప్రభావిత కుటుంబం, హెక్టారుకు రూ. 10,000/-లు లేదా భూమి అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎప్పటికప్పుడు నిర్ధారించినట్లుగా ఆర్థిక సహాయం కూడా పొందాలి. వ్యవసాయ భూమి కేటాయింపు విషయంలో ప్రతి ప్రాజెక్టు ప్రభావిత కుటుంబానికి రూ. 5,000/-లు లేదా వ్యవసాయ ఉత్పత్తి కోసం ఎప్పటికప్పుడు ప్రభుత్వం నిర్ధారించినట్లుగా ఆర్థిక సహాయం అందించాలి. అయితే, అట్టి ప్రభుత్వ భూమి కేటాయింపును ప్రాజెక్టు ప్రభావిత కుటుంబంనుండి సేకరించిన భూమి విస్తీర్ణానికి లేదా 2.5 హెక్టార్ల మెట్ట భూమికి లేదా 1.25 హెక్టార్ల మాగాణి భూమికి ఏది తక్కువ అయితే దాని విస్తీర్ణానికి పరిమితం చేయడమవుతుంది. అయితే, అట్టి కేసుల విషయంలో;

ఎ) ప్రాజెక్టు కోసం ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాల నుండి సేకరించిన భూములకు, కేటాయించిన ప్రభుత్వ భూమి విస్తీర్ణం మేరకు ఎటువంటి నష్టపరిహారాన్ని చెల్లించడం జరుగదు.

బి) ప్రాజెక్టు కోసం ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాల నుండి తిరిగి తీసుకున్న భూములకు, కేటాయించిన ప్రభుత్వ భూమి విస్తీర్ణం మేరకు ఎటువంటి ఎక్స్‌గ్రేషియాను చెల్లించడం జరుగదు.

తదనుసారంగా, ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాలనుండి సేకరించిన లేదా తిరిగి తీసుకున్న భూములకు భూసేకరణ అధికారి అవార్డును జారీ చేయాలి.

6.5 **షెడ్యూల్డు తెగల పి.ఎ.ఎఫ్‌ల నుండి ప్రాజెక్టు ప్రయోజన ప్రాంతాల భూములను సేకరించిన ఫలితంగా, వారు సన్నకారు లేదా పేద రైతులు లేదా భూమి లేని వారిగా అయినప్పుడు, వారి నుండి సేకరించిన భూమికి బదులు ప్రభుత్వ భూమిని కేటాయించడం:-**

భూసేకరణ వల్ల ఎవరేని వ్యక్తి సన్నకారు లేదా పేద రైతుగా, లేదా భూమిలేని నిరుపేదగా మారకూడదు అనే ప్రభుత్వ మార్గదర్శక సూత్రాలను అనుసరించి, ప్రభుత్వం ప్రాజెక్టు ప్రయోజన ప్రాంతంలో భూమిని విధిగా సేకరించి ఎస్.టి.పి.ఎ.ఎఫ్‌లకు (ప్రాజెక్టు కోసం వారి భూములను సేకరించిన ఫలితంగా వారు సన్నకారు లేదా పేద రైతులుగాను లేదా భూమి లేని పేదలుగాను మారినప్పుడు) వారు కోరినట్లయితే వారి నుండి సేకరించిన భూమికి బదులుగా అట్టి భూమిని కేటాయించవలెను.[1]

అయితే, అట్టి కేటాయింపు, పి.ఎ.ఎఫ్‌ల నుండి సేకరించిన భూమి విస్తీర్ణం లేదా 2.5 హెక్టార్ల మెట్ట భూమి లేదా 1.25 హెక్టార్ల మాగాణి భూమి వీటిలో ఏది తక్కువయితే, ఆ విస్తీర్ణం మేరకు పరిమితం చేయాలి. ఇంతే కాకుండా అట్టి సందర్భాలలో,

ఎ) ప్రాజెక్టు కోసం పి.ఎ.ఎఫ్‌ల నుండి సేకరించిన భూమి విస్తీర్ణానికి సమానమైన భూమిని కేటాయించినప్పుడు ఎట్టి పరిహారం చెల్లించబడదు.

బి) ప్రాజెక్టు కోసం పి.ఎ.ఎఫ్‌ల నుండి స్వాధీనం చేసుకున్న భూముల విస్తీర్ణానికి సమానమైన భూమిని కేటాయించిన సందర్భంలో ఎట్టి ఎక్స్‌గ్రేషియా చెల్లించబడదు.

భూ సేకరణ అధికారి పి.ఎ.ఎఫ్‌ల నుండి సేకరించిన లేదా స్వాధీనం చేసుకున్న భూముల కోసం తగురీతిగా అవార్డులను జారీచేయాలి.

---

1. జి.ఓ.ఎమ్.ఎస్.నెం. 119, నీటిపారుదల ఆయకట్టు ప్రాంత అభివృద్ధి (ప్రాజెక్టు విభాగం, ఎల్.ఎ. IV ఆర్ అండ్ ఆర్-××) శాఖ, తేది. 26-06-2006 ద్వారా సవరణ.

6.6 పేరా 6.2, 6.4, 6.5ల క్రింద కేటాయించిన భూమికి సంబంధించి ఎట్టి వివాదాలు వుండరాదు. కేటాయించిన భూమి పి.ఎ.పి. భార్య, భర్త ఉమ్మడి పేర్లపై ఉండాలి.

### 6.7 పశువుల కొట్టం కోసం గ్రాంటు:

పశువులు ఉన్న ప్రతి నిర్వాసిత కుటుంబం పశువుల కొట్టాన్ని నిర్మించుకోడానికి రూ. 15,000/–లకు తక్కువ కాకుండా సంబంధిత ప్రభుత్వం నిర్ణయించే మొత్తాన్ని పొందుతుంది. [1]

### 6.8 సామాగ్రి రవాణా కోసం గ్రాంటు:

ప్రభావిత ప్రాంతం నుండి పునరావాస ప్రాంతానికి ప్రతి పి.ఎ.ఎఫ్. తన భవన సామాగ్రి, ఇంటి వస్తువులు, పశువులు వంటి వాటిని రవాణా చేయడానికి / తరలించడానికి ఏక మొత్తంగా రూ. 5000/–లు లేదా కాలానుగుణంగా ప్రభుత్వం నిర్ణయించే మొత్తాన్ని ప్రభావిత కుటుంబం పొందుతుంది.


### 6.9 ఆదాయ వనరు పథకం గ్రాంటు:

గ్రామీణ చేతి వృత్తుల వారు / చిన్న వర్తకులు, స్వయం ఉపాధి పొందే వ్యక్తులు కలిగివున్న ప్రతి ప్రాజెక్టు ప్రభావిత కుటుంబం నిర్వహణ షెడ్డు / దుకాణం నిర్మాణంకోసం ఒకే సమయంలో ఏక మొత్తంగా రూ. 25,000/–లు లేదా కాలానుగుణంగా ప్రభుత్వం నిర్ణయించే మొత్తాన్ని పొందుతుంది.

ఎ) ప్రభావిత వ్యక్తులకు, వాణిజ్య, సాంకేతిక మరియు వృత్తి పరమైన నైపుణ్యాల అభివృద్ధి కోసం తగిన శిక్షణ ఇవ్వబడుతుంది. [1]

### 6.10 భూసేకరణ తరువాత భూమి యజమాని భూమి లేని వ్యక్తిగా మిగిలిపోయినప్పుడు వేతనాలు:

ప్రాజెక్టు ప్రభావిత ప్రాంతంలో వ్యవసాయ భూమి కలిగివుండి వారి పూర్తి భూమి సేకరింపబడి, బదులుగా ఎట్టి భూమిని కేటాయించని సందర్భంలో అట్టి ప్రాజెక్టు ప్రభావిత కుటుంబం జీనవోపాధిని కోల్పోతున్నందున, 750 రోజుల కనీస వ్యవసాయ వేతనాలకు సమానమైన ఆర్థిక సహాయాన్ని ఒక్కసారి పొందుతుంది.



**6.11 భూసేకరణ తరువాత చిన్నకారు రైతుగా మారినా లేక సేకరణకు ముందు, తరువాత కూడా చిన్నకారు రైతుగా ఉన్న భూ యజమానులకు వేతనాలు:**

ప్రాజెక్టు ప్రభావిత జోనులో వ్యవసాయ భూమిగల ప్రతి ప్రభావిత కుంటుంబం భూసేకరణ తరువాత చిన్నకారు రైతుగా మారినా లేక సేకరణకు ముందు, తరువాత కూడా చిన్నకారు రైతుగా ఉన్నచో సేకరించిన భూమికి బదులు ఎట్టి భూములు కేటాయించని సందర్భంలో 500 రోజుల కనీస వ్యవసాయ వేతనాలకు సమానమైన ఆర్థిక సహాయాన్ని ఒక పర్యాయం పొందుతుంది. [1]

**6.12 భూసేకరణ తరువాత సన్నకారు రైతుగా మారిన లేక సేకరణకు ముందు, తరువాత కూడా సన్నకారు రైతుగా ఉన్న భూ యజమానులకు వేతనాలు:**

ప్రాజెక్టు ప్రభావిత జోనులో వ్యవసాయ భూమిగల ప్రతి ప్రభావిత కుటుంబం భూసేకరణ తరువాత సన్నకారు రైతుగా మారిన లేక సేకరణకు ముందు తరువాత కూడా సన్నకారు రైతుగా వున్నచో సేకరించిన భూమికి బదులు ఎట్టి భూమిని కేటాయించని సందర్భంలో 375 రోజుల కనీస వ్యవసాయ వేతనాలకు సమానమైన ఆర్థిక సహాయాన్ని ఒక పర్యాయం పొందుతుంది. [1]

**6.13 కూలీలకు వేతనాలు:**

'వ్యవసాయ కూలీలు' లేదా 'వ్యవసాయేతర కూలీల' కేటగిరికి చెందిన ప్రతి ప్రభావిత కుటుంబం, 625 రోజుల కనీస వ్యవసాయ వేతనాలకు సమానమైన ఆర్థిక సహాయాన్ని ఒక పర్యాయం పొందుతుంది.

**6.14 నిర్వాసిత కుంటుంబానికి జీవన భృతి:**

ఎ) ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబం కూడా అయిన ప్రతి ప్రభావిత కుటుంబం 240 రోజుల కనీస వ్యవసాయ వేతనాలకు సమానమైన జీవనభృతిని ఒక పర్యాయం పొందుతుంది. 1

బి) పేరా 3.10(బి)లో నిర్వచించిన ప్రతి ఒక నిస్సహాయ వ్యక్తికి నెలకు రూ. 500/-లు చొప్పున పింఛను తగిన సాంవత్సరిక పాలసీల ద్వారా, ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్‌చే ఖర్చులు భరించి, జీవితాంతం చెల్లించబడును. [1]

---

1. జి.ఓ.ఎమ్.ఎస్.నెం. 46, నీటిపారుదల ఆయకట్టు ప్రాంత అభివృద్ధి (ప్రాజెక్టు విభాగం, ఎల్.ఎ. IV ఆర్ అండ్ ఆర్) శాఖ, తేది. 28-02-2009 ద్వారా సవరణ.

పునరావాస కేంద్రాలవద్ద సౌకర్యాలు:

6.15 భూసేకరణ చట్టం, 1894లోని 17వ విభాగం క్రింద లేదా అమలులో ఉన్న అట్టి ఇతర చట్టం నిబంధనల క్రింద అత్యవసర పరిస్థితులలో భూమిని సేకరించిన సందర్భంలో పునరావాసం, సహాయ పథకం పెండింగులో ఉండగా తాత్కాలిక వసతిని కల్పించాలి. అట్టి కుటుంబాలు ఈ విధానం క్రింద పై పేరాల్లో తెలియజేసిన పునరావాస సహాయ ప్రయోజనాలను కూడా పొందాలి.

6.16 ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాలు 2005, డిసెంబర్ 13వ తేదీకి ముందు ఆటవీ భూములను కలిగివున్నట్లయితే వారందరు ఈ విధానం క్రింద పై పేరాలలో తెలియజేసిన పునరావాస సహాయ ప్రయోజనాలన్నింటిని పొందుతారు. [1]

ఎ) నీటిపారుదల లేక జలవిద్యుత్ ప్రాజెక్టుల విషయంలో, ప్రభావిత ప్రాంతాల్లో చేపలు పట్టు హక్కులుండిన ప్రభావిత కుటుంబాలకు, రిజర్వాయర్లలో అట్టి హక్కులు ఇవ్వబడును.

బి) మిగతా కేసుల్లో కూడా, ప్రత్యేక కారణాలుంటే తప్ప, ప్రభావిత కుంటుంబాలకు చేపలుపట్టు హక్కులు ప్రాధాన్యతపై కల్పించాలి.

సి) నీటిపారుదల లేక జలవిద్యుత్ ప్రాజెక్టుల విషయంలో ప్రభావిత ప్రాంతాల్లోని నదులు లేక కుంటలు లేక డ్యాముల్లో చేపలు పట్టుకొను హక్కులు కలిగిన ప్రభావిత గిరిజనులు లేక ఇతర జాతుల సభ్యులకు రిజర్వాయరులో చేపలు పట్టుకొను హక్కులు ఇవ్వబడును.

6.17 ప్రాజెక్టు ప్రభావిత జోనులలో రిజర్వేషన్ ప్రయోజనాలను పొందుతున్న ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాలు రీసెటిల్‌మెంట్ జోనులో అట్టి రిజర్వేషన్ ప్రయోజనాలను పొందదానికి అర్హులు.

పునరావాస కేంద్రాలవద్ద సౌకర్యాలు

6.18 **పునరావాస కేంద్రాలవద్ద కల్పించాల్సిన ప్రాథమిక సౌకర్యాలు:**

ప్రాజెక్టు ప్రభావిత జోనులోని ప్రజలను రీసెటిల్‌మెంట్ జోనులకు తరలించే సందర్భంలో ఆర్ అండ్ ఆర్ అడ్మినిస్ట్రేటర్ ఈ క్రింది వాటిని సాధ్యమైనంతవరకు కల్పించాలి.

ఎ) తరలించాల్సిన గ్రామం / ప్రాంతంలోని ప్రజలందరు ఒకే కులానికి చెందినవారైనప్పుడు, అట్టి ప్రజల / కుటుంబాల మధ్య సామాజిక సాంప్రదాయ సంబంధాలు (సాంఘిక సమైక్యత) చెదిరిపోకుండా ఉండేందుకు సంఘటితమైన ప్రాంతానికి సామూహికంగా తరలించాలి.

బి) పునరావాస కేంద్రాలకు మౌలిక సదుపాయాలను అంటే త్రాగునీరు, అంతర్గత రోడ్లు, డ్రైనేజి, విద్యుత్, ప్రాథమిక పాఠశాల భవనం, ఆటస్థలం, కమ్యూనిటి సెంటర్, చేరుకోవడానికి రోడ్లు మార్గాలు వంటి వాటిని కల్పించాలి. దీనికి అదనంగా, భూసేకరణ సమయంలో ప్రభావిత గ్రామంలో లభ్యంగా ఉన్నట్టి ఇతర సామాజిక సౌకర్యాలను కూడా కల్పించాలి.

ఎస్.టిల కోసం ఆర్ అండ్ ఆర్ ప్రయోజనాలు:

6.19 **షెడ్యూల్డు తెగలకు చెందిన ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాలకు ప్రయోజనాలు:**

ఎ) ఎస్.టి. కేటగిరికి చెందిన ప్రతి ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబానికి భూమి కేటాయింపులో ప్రాధాన్యతనివ్వాలి.

బి) సాంప్రదాయ హక్కులు / అటవీ ఉత్పత్తు వినియోగం వంటి వాటిని నష్టపోయినందుకు 500 రోజుల కనీస వ్యవసాయ వేతనాలకు సమానమైన అదనపు ఆర్థిక సహాయాన్ని ప్రతి గిరిజన ప్రాజెక్టు ప్రభావిత కుటుంబానికి చెల్లించాలి.

బి1) ప్రభావిత ప్రాంతంలో రిజిస్టరు అయిన మత్స్యకార సహకార సంఘం సభ్యులయిన లేక చేపలుపట్టు లైసెన్సు కలిగి చేపలుపట్టు హక్కులు తద్వారా కలుగు జీవనభృతిని కోల్పోయిన ప్రతి గిరిజనేతర ప్రాజెక్టు ప్రభావిత కుటుంబానికి 500 రోజుల కనీస వ్యవసాయ వేతనానికి సరిపడ అదనపు ఆర్థిక సహాయం చెల్లించాలి. [1]

1. జి.ఓ.ఎమ్.ఎస్. నెం.134, నీటిపారుదల ఆయకట్టు ప్రాంత అభివృద్ధి (ప్రాజెక్టు విభాగం, ఎల్.ఎ. IV ఆర్ అండ్ ఆర్) శాఖ, తేది.13-11-2009 ద్వారా సవరణ.
2. జి.ఓ.ఎమ్.ఎస్. నెం.114, నీటిపారుదల ఆయకట్టు ప్రాంత అభివృద్ధి (ప్రాజెక్టు విభాగం, ఎల్.ఎ. IV ఆర్ అండ్ ఆర్) శాఖ, తేది.08-09-2009 ద్వారా సవరణ.

సి) గిరిజన పి.ఎ.ఎఫ్‌లకు తమ జాతి, భాష, సాంస్కృతిక పరమైన గుర్తింపును కొనసాగించ డానికి వీలుగా సాధ్యమైనంతవరకు, వారి అభీష్టంమేరకు వారి జనావాసాలకు దగ్గరలో సంఘటిత బ్లాకులో పునరావాసం కల్పించాలి.

డి) జిల్లా వెలుపల లేదా గిరిజన ప్రాంతాలకు బైట పునరావాసం పొందిన గిరిజన ప్రభావిత కుటుంబాలు, పునరావాస సహాయ ప్రయోజనాలలో 25 శాతం ద్రవ్య రూపేణా అదనంగా పొందుతారు.

ఇ) అమలులో ఉన్న చట్టాలు, రెగ్యులేషన్లను ఉల్లంఘిస్తూ అన్యాక్రాంతమైన గిరిజన భూముల బదలాయింపు రద్దు పరచినట్లుగా భావించడమవుతుంది. వాస్తవ గిరిజన భూ యజమానులకు మాత్రమే పునరావాస సహాయ ప్రయోజనాలను అందించడమవుతుంది.

ఎఫ్) ప్రాజెక్టు నిర్వాసిత ప్రాంతాలలో నివసిస్తూ గిరిజన కుటుంబాలు నది / కుంట / డ్యామ్‌లలో చేపలు పట్టే హక్కులు కలిగి ఉన్నట్లయితే వారికి రిజర్వాయరు ప్రాంతంలో చేపలు పట్టే హక్కులను కల్పించాలి.

ఎఫ్1)ప్రాజెక్టు ప్రభావిత ప్రాంతంలో నివసిస్తూ నది / కుంట / డ్యామ్‌లలో చేపలు పట్టు హక్కు కలిగియుండి, రిజిస్టరు అయిన మత్స్యకార సహకార సంఘం సభ్యులు లేక చేపలు పట్టు లైసెన్సు కలిగిన గిరిజనేతర కుటుంబాలకు రిజర్వాయరు ప్రాంతంలో చేపలుపట్టు హక్కులు ఇవ్వబడతాయి. [1]

జి) రాష్ట్ర మత్స్యశాఖచే అమలు చేయబడుతున్న వివిధ పథకాలు/ కార్యక్రమాల్లో, మత్స్యకార ప్రభావిత కుటుంబాలన్నింటికి పునరావాస సహాయ అధికారులతో సంప్రదించి ప్రాధాన్యత ఇవ్వబడును. [1]

హెచ్)జలయజ్ఞం క్రింద పూర్తయిన రిజర్వాయర్లలో రాష్ట్ర మత్స్యశాఖ ప్రాధాన్యత క్రమంలో చేప పిల్లలను నింపాలి. దీనికోసం అవసరమైన నిధులను మత్స్యశాఖ/డి.ఆర్.డి.ఎ./ఐటిడిఎ/ ఎస్.సి.కార్పొరేషన్/ మాడ/బి.సి. కార్పొరేషన్ క్రింద వివిధ పథకాలనుండి లేక పునరావాస సహాయ ప్యాకేజి నుండి అవసరమైనమేరకు ఉపయోగించవచ్చును. [1]

### 6.20 రీ సెటిల్‌మెంట్ కేంద్రాల వద్ద ఎస్.టి. / ఎస్.సి / బి.సిలకు చెందిన పి.ఎ.పిలకు రాజ్యాంగ ప్రయోజనాలు:

ప్రాజెక్టు ప్రభావిత వ్యక్తులందరు తమ గ్రామాల్లో పొందుతున్న రాజ్యాంగ ప్రయోజనాలను నిర్వాసిత కేంద్రాల్లో కూడా పొందుతారు.



1. జి.ఓ.ఎమ్.ఎస్. నెం.114, నీటిపారుదల ఆయకట్టు ప్రాంత అభివృద్ధి (ప్రాజెక్టు విభాగం, ఎల్.ఎ. IV ఆర్ అండ్ ఆర్) శాఖ, తేది.08-09-2009 ద్వారా సవరణ.